H4- 1
L- 6

# ఫారం-6

(చట్టం- 30/2013 లోనిసెక్షన్ 11(1) లోని సబ్ రూల్ -1 రూల్ 19 ప్రకారం)

## తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యు (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్,/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)

## ప్రాథమిక నోటిఫికేషన్

ఫైలు నెం. ఎఫ్/118/2015, తేది: 03-12-2016.

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సూరారం గ్రామములో భూమి విస్తీర్ణం ఎ.-3.12 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్ధం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు యందుగల ఉదయ సముద్రము లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ (U.S.L.I.S) డి-11/ఆర్.ఎం.సి. కి.మీ. 3.209 నుండి 3.678 వరకు కాలువ కోసం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్దమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1 ) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

రిక్విజేషన్ ఆథారిటీ లేఖ నెం. ఇ.ఇ./ఎ.యం.ఆర్.ఎస్.ఎల్.బి.పి./డి.2/డిబి/ఎ.ఇ.(టి)/జె.టి.ఓ/242-యం, తేది: 20.05.2016ను సమర్పిస్తూ ఇట్టి ప్రాజెక్టు ఇ.ఐ.ఎ. చేయబడినది అని తెలిపినారు. కావున చట్టం 2013 లోని సెక్షన్ 6 (2) ప్రకారము ఎస్.ఐ.ఎ.ను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలకు జాయింట్ కలెక్టరు మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేటు యాదాద్రి భువనగిరి గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 19, రెవిన్యూ (జె.ఎ. అండ్ ఎల్.ఎ), తేది: 11.02.2015 ప్రకారము ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున ఈ ప్రాజెక్టు క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని సూరారం గ్రామములో విస్తీర్ణం ఎ. 3.12 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

మండలం: రామన్నపేట | గ్రామం: సూరారం

| సర్వే నెం,/ భూమి స్వభావము హక్కు స్వభావము విస్తీర్ణము ( ఎ. గుం.) | భూసేకరణ విస్తీర్ణం (ఎ. గుం.) | పట్టాదారు (ప)/అనుభవదారు (అ) పేరు మరియు తండ్రి /భర్త పేరు | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 161 ఖుష్కీ/పట్టా 0.22 | 0.22 | దేవరపల్లి భగవంత రెడ్డి తం: | --- |
| | | దేవరపల్లి క్రిష్ణారెడ్డి తం: | --- |
| | | దేవరపల్లి నారాయణరెడ్డి తం: | --- |
| | --- | దేవరపల్లి సునితమ్మ భ: క్రిష్ణారెడ్డి | --- |
| | --- | దేవరపల్లి యాదిరెడ్డి తం: మల్లారెడ్డి | --- |
| 166 ఖుష్కీ/పట్టా 1.11 | 1.11 | దేవరపల్లి ఆండమ్మ భ: | --- |
| | --- | దేవరపల్లి అయిలారెడ్డి తం: ఎల్లారెడ్డి | --- |
| | --- | దేవరపల్లి సైదుల్‌రెడ్డి తం: సత్తిరెడ్డి | --- |
| | --- | దేవరపల్లి సత్తిరెడ్డి తం: వీరారెడ్డి | --- |
| | --- | దేవరపల్లి మదుసూదన్‌రెడ్డి తం: సత్తిరెడ్డి | --- |
| | --- | దేవరపల్లి లక్ష్మారెడ్డి తం: వీరారెడ్డి | --- |
| 167 ఖుష్కీ/పట్టా 1.19 | 1.19 | దేవరపల్లి అయిలారెడ్డి తం: మాల్లారెడ్డి | --- |
| | | దేవరపల్లి సత్తిరెడ్డి తం: | --- |
| | | దేవరపల్లి సైదుల్‌రెడ్డి తం: సత్తిరెడ్డి | --- |
| | | మదుసూదన్‌రెడ్డి తం: | --- |
| | --- | దేవరపల్లి అయిలారెడ్డి తం: ఎల్లారెడ్డి | --- |
| | --- | దేవరపల్లి లక్ష్మారెడ్డి తం: వీరారెడ్డి | --- |
| | --- | దేవరపల్లి మదుసూదన్‌రెడ్డి తం: సత్తిరెడ్డి | --- |
| | --- | దేవరపల్లి ఆండమ్మ భ: సత్తిరెడ్డి | --- |
| | 3.12 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమంలోని సెక్షన్ (11) 1 ప్రకారం సంబంధిత భూ యాజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు ( భూ.సే.), ఏ.యం. ఆర్.పి, యూనిట్-4, జి.వి. గూడెం, నల్లగొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఏ.యం. ఆర్.పి, యూనిట్-4, జి.వి. గూడెం, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (1) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధించిన భూ యాజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి గారికి లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే),
ఏ.యం. ఆర్.పి, యూనిట్.-4,
నల్లగొండ.

జిల్లా కలెక్టరు,
యాదాద్రి భువనగిరి